# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




పదిలో పాలకుర్తి విద్యార్థుల హవా..e 2

సంపుటి : 01 | సంచిక : 201 | వరంగల్ | గురువారం, 30 ఏప్రిల్ 2026 | పేజీలు : 02



## జిల్లాలో ఓటరు మ్యాపింగ్ శాతాన్ని పెంచాలి

■ **డిప్యూటీ సీఈఓ పద్మావతి**

**జనగామ, పాలకుర్తి వాణి:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో భాగంగా జిల్లాలో ఓటరు మ్యాపింగ్ శాతాన్ని మరింతగా పెంచాలని డిప్యూటీ సీఈఓ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి హైదరాబాదు సీఈఓ కార్యాలయం నుంచి జిల్లాకు విచ్చేసిన డిప్యూటీ సీఈఓ పద్మావతి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్‌మ్యాప్డ్ ఎలక్టోరల్ జాబితా గుర్తింపును సమగ్రంగా నిర్వహించేందుకు పలు ముఖ్య సూచనలు జారీ చేశారు. సమీక్ష సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, అన్ని మండలాల తహసీల్దార్లు, తొర్రూరు, సిద్దిపేట, ధర్మసాగర్ తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఎంపీ లాడ్స్ నిధులను సద్వినియోగం చేసుకోవాలి

■ **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, పాలకుర్తి వాణి :** ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా మంజూరైన పనులను త్వరగా, నాణ్యతతో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ఎంపీ లాడ్స్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ పనులకు సంబంధించిన పురోగతిపై సమగ్రంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.









## పాలకుర్తిలో ప్రగతి విద్యాలయం ప్రతిభ జోరు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** ప్రగతి విద్యాలయం విద్యార్థులు మరోసారి అద్భుత ప్రతిభ కనబరిచారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థి పుట్టా జదీష్ 578/600 మార్కులతో మండల టాపర్ గా నిలిచారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాలలో విద్యాలయ అధినేత వెంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు సన్మానించారు.

## ఫలితాల్లో మెరిసిన కార్మెల్ విద్యార్థులు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కార్మెల్ కాన్వెంట్ విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. 561 మార్కులతో వైష్ణవి టాపర్ గా నిలిచారు. 36 మంది విద్యార్థులు 500 పైచిలుకు మార్కులు సాధించారని ప్రిన్సిపల్ లిజ్ బెత్ తెలిపారు. అలాగే 100% ఉత్తీర్ణత సాధించామన్నారు. పాలకుర్తిలో 692 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 685 మంది ఉత్తీర్ణులయారు. మండల వ్యాప్తంగా ఏడుగురు విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ప్రభుత్వ పాఠశాల నుండి ఐదుగురు, ప్రైవేటు పాఠశాలల నుండి ఇద్దరు విద్యార్థులు ఫెయిల్



అయ్యారు. పాలకుర్తి మండలంలో ఉత్తీర్ణత 98.99% గా నమోదయింది.

## గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థుల హవా

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామలోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు SSC 2026 వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేశారు. పాఠశాల విద్యార్థిని ఎల్. హరిప్రియ 600 మార్కులకు 583 మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంకుతో పాటు స్కూల్ టాపర్‌గా నిలిచింది. అలాగే బి. శ్రావణ భార్గవి 570/600 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. పాఠశాలలో పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో 60% కంటే ఎక్కువ మంది 500 మార్కులకు పైగా సాధించి అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మోతె సురేందర్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ MD అహ్మద్ పాషా మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందానికి, నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అంతా విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. టాపర్లుగా నిలిచిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వరుసగా ఉన్నత ఫలితాలు సాధిస్తున్న గౌతమ్ మోడల్ స్కూల్ పట్ల తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## పదిలో సిద్ధార్థ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

పాలకుర్తి వాణి, పాలకుర్తి : మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయం పదవ తరగతి పరీక్షల్లో విజయ దుందుభి మోగించింది. పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ బుధవారం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. 24 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించగా, పాఠశాల 100% ఉత్తీర్ణతను నమోదు చేసింది. కమ్మగాని తేజస్విని 555 మార్కులు, బత్తిని లోకేష్ 552 మార్కులు, భూక్య మోతిలాల్ 550 మార్కులు, బానోత్ నితిన్ 548 మార్కులు, ధరావత్ వేణు 542 మార్కులు సాధించారు.



WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341